
NT OF TELANGANA
of Collegiate Ed


RUSA
RESOURCE CENTER
TELANGANA STATE HYDERABAD
MGM GOVT GIRLS
HIGH SCHOOL NAMPALLY


RUSA
RESOURCE CENTER
TELANGANA STATE HYDERABAD
MGM GOVT GIRLS
HIGH SCHOOL NAMPALLY


GOVERNMENT OF TELANGANA
Commissionerate of Collegiate Education
JIGNASA 2023-24
STUDENTS STUDY PROJECTS
STATE LEVEL PRESENTATIONS & SELECTIONS
2nd to 4th April 2024
RUSA RESOURCE CENTRE
NAMPALLY
Sponsored by
State Project Directorate, RUSA


ప్రభుత్వ డిగ్రీ కళాశాల గార్ల
Pagadala Ramarao
Garla, Mahabubabad
Shuru
Apke nagar ki app

# రాష్ట్రస్థాయిలో అర్హత సాధించిన గార్ల డిగ్రీకళాశాల విద్యార్థులు

**గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు జిజ్ఞాస స్టూడెంట్ ప్రాజెక్టులో రాష్ట్రస్థాయిలో అర్హత సాధించినట్లు డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసమ్మ శనివారం తెలిపారు. ఈనెల4న హైదరబాద్‌లోని నాంపల్లి రుసాసెంటర్‌లో నిర్వహించిన రాష్ట్రసాయి జిజ్ఞాస ప్రాజెక్టులో గార్ల డిగ్రీకళాశాల కంప్యూటర్ డిపార్టుమెంటు అద్యాపకులు రాజేష్ ఆద్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నోట్స్ అండ్ పాస్వర్డ్ మేనేజర్ ప్రాజెక్టును ప్రదర్శించి ప్రతిభ కనబరి రాష్ట్రస్థాయిలో అర్హత సాధించి ప్రశంసాపత్రాలను అందుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. గ్రామస్థాయిలోని విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసి మెరుగుపరిచి రాష్ట్రస్థాయిలో అర్హత సాధించినందుకు కృషి చేసి అద్యాపకులు రాజేష్, సహకరించిన అద్యాపకులను, జిజ్ఞాస ప్రాజెక్టులో ప్రతిభ కనబరినిన విద్యార్థులను ఆమే అభినందించారు. అంతేకాకుండా విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే లక్ష్యంతో జిజ్ఞాస స్టుడెంట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఉన్నత విద్యాశాఖ కమీషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కంప్యూటర్ అప్లికేషన్ అద్యాపకులు ఎ.రాజేష్, విద్యార్థులుబి.జైపాల్, డి.భార్గవి, బి.సందీప్, జి.శివ, సాయిచరణ్, జె.మహేందర్, తదితరులున్నారు.



# జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులో గార్ల విద్యార్థుల ప్రతిభ



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 6:** గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జిజ్ఞాస విద్యార్థి స్టడీ ప్రాజెక్టులో అర్హత సాధించారు. కంప్యూటర్ సంస్థ మేనేజర్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పష్టమైన ప్రాజెక్టు తయారు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రదర్శించగా అవార్డు లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరెం నరసమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న వ్యక్తి గత నైపుణ్యం ఇతరులకు ప్రేరణ కలిగించిందని, ఇందుకు సహకారం అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లోకంతీరు
తెలుగు దినపత్రిక

Reporter
Vastu Vajram sir

# మట్టిలోంచి మాణిక్యాలను తయారు చేయాలి

## * ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ

### రాష్ట్రస్థాయిలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రాజెక్టు ప్రదర్శన






గార్ల (లోకం తీరు) సృజనాత్మక నైపుణ్యాలతో బోధన సిబ్బంది ప్రేరణ, తర్ఫీదు ద్వారా మట్టిలోంచి మాణిక్యాలను తయారు చేయాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో అర్హత సాధించారని శనివారం ఆమె వెల్లడించారు. కంప్యూటర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నోట్స్ అండ్ పాస్వర్డ్ మేనేజర్ అనే స్టూడెంట్ ప్రాజెక్ట్ పై సంబంధిత కంప్యూటర్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు రాజేష్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు స్పష్టమైన ప్రాజెక్టు తయారు చేసి రున సెంటర్ నాంపల్లి హైదరాబాద్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శనను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అతిధుల చేతుల మీదుగా అందజేశారు. బోధన సిబ్బంది అధ్యాపకుల సహకారంతో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. శాస్త్రీయ దృక్పథంతో కూడిన విజ్ఞానంతో విద్యార్థులు ఉన్నత స్థాయిని చేరుకోవాలని హితువు పలికారు. ఈ సందర్భంగా ఆమెతో పాటుగా కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులను అభినందించారు. పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎం ఈ ఓ, బి ఫూల్ చంద్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు భట్టు నాగరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాలోత్ శివ, వీరు నాయక్, జీ.బాలాజీ నాయక్, చింతనిపు రమేష్, మాచర్ల సుందర్ కుమార్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ రావు. బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.